హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం**:

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు**:

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము**:

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. దేవుడు ఇశ్రాయేలీయులకు నీటిని సమకూర్చుట . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

* దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
* దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
* దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
* దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
* దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
* దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:  దేవుడు ఇశ్రాయేలీయులకు నీటిని సమకూర్చుట

నిర్గమ 15:22-27;17:1-7; కీర్తన 78:15-16; యోహాను 4:10 -14

**ఉద్దేశ్యము**: ప్రభువైన యేసు మాత్రమే ఇవ్వగలిగిన జీవజలముల కొరకు దాహము కలిగి ఉండాలి అని బోధించుట

**ముఖ్యాంశము**: ఒంటెలు చాలా దినములునీరు త్రాగకపోయినప్పటికీ బ్రతకగలవు అని మీకు తెలుసా? అందుకే ఇసుక ఎడారులలో ఒంటెలు ఎంతో దూరం నీరు లేకుండానే ప్రయాణించగలవు. మానవులు ఆహారము లేకుండా కొన్ని రోజులు బ్రతుకగలరు కానీ నీరు లేకుండా బ్రతకడం కష్టం. ఎంతోమంది ఎడారి మార్గంలో ప్రయాణం చేస్తూ నీరు లేనందువలన చనిపోతుంటారు. ఇశ్రాయేలీయులు ఆహారము దొరకనందువలన ఎంతో ఆకలితో ఉన్నట్లు గతవారం చూసాము. అప్పుడు దేవుడు వారి కొరకు దేవదూతల ఆహారమైన మన్నాను ఆకాశమునుండి కురిపించాడు. అది దేవుడు జరిగించిన గొప్ప అద్భుతం! ఇశ్రాయేలీయులు దాహంగా ఉన్నప్పుడు దేవుడు వారికి ఎలా నీటిని సమకూర్చాడో ఈ రోజు చూద్దాం.

**గతవారము** : దేవుడు ఇశ్రాయేలీయులకు ఆకాశమునుండి మన్నాను కురిపించగా వారు తిని తృప్తి పొందారు. ఏనాటికి కావలసినది ఆనాడు మాత్రమే కూర్చ్కోవాలి, ఎక్కువ కూర్చుకొనవద్దు అని దేవుడు వారికి ఆజ్ఞాపించాడు. కొన్ని రోజుల తరువాత ఆ ఆహారము తమకు నచ్చలేదని వారు సణుగు కొనుట మొదలుపెట్టారు. వారి సణుగులు వినిన దేవుడు వారు కోరిన మాంసము వారికి ఇచ్చాడు కానీ వారి అవిధేయతను , అవిశ్వాసాన్ని బట్టి మాంసాపేక్ష గలవారిని కొందరిని శిక్షించాడు. దేవుడు అనుగ్రహించిన వాటిని బట్టి ఎంతో సంతోషంగా, తృప్తిగాఉండడం నేర్చుకోవాలి అని గతవారం నేర్చుకున్నాము.

**మారా-చేదు నీరు ( నిర్గమ.15: 21-26)**: ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటిన తరువాత దేవుని మేఘస్తంభమును, అగ్నిస్తంభమును వెంబడిస్తూ మూడు దినములు ప్రయాణించారు. వారు తమతో తెచ్చుకున్న నీరు అయిపోయింది కనుక ఆ అరణ్యములో త్రాగుటకు వారికి నీరు దొరకలేదు. వారు మిక్కిలి దాహముతో ఉన్నారు. మీరు సెలవుల్లో ఎండలో చాలా సేపు ఆడిన తరువాత వెంటనే చల్లటి నీరు తాగాలి అనిపిస్తుంది కదూ! ఇశ్రాయేలీయులు కూడా ఆ అరణ్యమార్గంలో మూడు రోజులు నడిచారు గనుక వారు ఎంతో దాహంతో ఉన్నారు. ఎక్కడా వారికి నీరు దొరకనందువలన వారెంతో నీరసంగా ఉండి ఉండవచ్చు. చివరకు మారా అనే ప్రదేశానికి చేరారు. అక్కడ వారికి నీళ్లు కనిపించాయి. ఆ నీళ్లు తాగడానికి వారు వెళ్ళినప్పుడు అవి చేదుగా ఉన్నాయి గనుక వారు త్రా గలేకపోయారు. అప్పుడు వారు మేము ఈ నీటిని ఎలా త్రాగాలి అని మోషే మీద సణుగుకున్నారు. అప్పుడు మోషే ప్రభువుకు మొఱ్ఱపెట్టగా, ప్రభువు మోషేకు ఒక చెట్టును చూపించి దానిని కొట్టి నీళ్లలో వేయమని చెప్పాడు. మోషే ఆ విధముగా చేయగానే దేవుడు గొప్ప అద్భుతాన్ని చేశాడు. ఆ చేదు నీరు తీయగా మారిపోయింది. ఇశ్రాయేలీయులు ఆ నీటిని సమృద్ధిగా త్రాగి దాహము తీర్చుకున్నారు. వారు త్రాగిన తరువాత తమ పశువులకు కూడా నీళ్లు పెట్టి తమ పాత్రలలో కూడా నీళ్లు నింపుకుని ఉండవచ్చు.

**ఏలీము - నీటి బుగ్గలు ( నిర్గమ.15:27)**: వారు మారానుండి ప్రయాణమై ఏలీము అనే ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఏలీము దగ్గర 12 నీటి బుగ్గలు 70 ఈత చెట్లు ఉన్నాయి. ఎంత అందమైన ప్రదేశం! ఆ చెట్ల క్రింద సేదదీరి అక్కడి నీళ్లు త్రాగి ఇశ్రాయేలీయులు ఎంతో సంతోషించారు. కానీ దేవుని స్తంభము ప్రయాణము సాగించగానే వారు కూడా బయలుదేరారు. మరొకసారి వాగ్దాన దేశము చేరుకొనుటకు ఇసుకతో కూడిన ఎడారులలో తమ ప్రయాణం కొనసాగించారు.

**హోరేబు బండ నుండి నీరు (నిర్గమ17:1-7)**: వారు ఎర్రసముద్రమును దాటి దాదాపు ఆరు వారాలు దాటిపోయింది. వారి దగ్గర ఉన్న నీరు మొత్తం అయిపోగా తిరిగి వారు దాహంగొన్నారు. నీరు లేకుండా ఎక్కువ దినములు బ్రతకలేరు గనుక తిరిగి వారు మోషేమీద గొణుగుటకు మొదలుపెట్టారు. ఇశ్రాయేలీయులు ఆ పరిస్థితులలో ఏమి చేసి ఉండవలసింది? ప్రభువు అంతవరకూ తమకు చేసిన గొప్ప కార్యములు వారు గుర్తు చేసుకొనవలసింది. దేవుని యందు విశ్వాసం ఉంచవలసింది. నీటిని అనుగ్రహించమని దేవునికి ప్రార్థన చేయవలసింది. కానీ దానికి

బదులుగా అరణ్యములో చంపుటకు మమ్ములను ఐగుప్తునుండి తీసుకొని వచ్చావు అని మోషే మీద గొణగడం మొదలుపెట్టారు.వారు ఆగ్రహంతో రాళ్లతో మోషేను కొట్టిచంపాలి అనుకున్నారు. వారు దేవుడు మనమధ్య ఉన్నాడోలేడో అని అనుమానించారు. ప్రభువు చేసిన ఆశ్చర్య కార్యములు చూచిన తరువాత కూడా వారు ఆ విధముగా మాట్లాడటం ఎంత భయంకరం! పాపం మోషే వారికి నాయకుడిగా ఉన్నందుకు వారు ప్రతి విషయానికి మోషేపై తమ కోపాన్ని చూపుతున్నారు. మోషే ఏమి చేయగలడు? వారి ఎదుట ఉన్న సమస్య గురించి ప్రభువుకు ప్రార్థించాడు. అప్పుడు ప్రభువు మోషేతో - "నీవు ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసుకుని ప్రజలకు ముందుగా పొమ్ము .నీవు నదిని కొట్టిన నీ కర్రను చేతపట్టుకొని పొమ్ము ఇదిగో హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను . నీవు ఆ బండను కొట్టగా ప్రజలు త్రాగుటకు దానిలో నుండి నీళ్లు బయలుదేరును" అని సెలవిచ్చాడు. అప్పుడు మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట దేవుడు చెప్పినట్లుగానే చేశాడు. అప్పుడు ఆ బండ లో నుండి నదుల వలె నీరు ప్రవహించింది. సముద్రమంత సమృద్ధిగా వారికి నీరు దొరికింది (కీర్తన 78: 15,16). అందరూ నీటి కోసం ఆ బండ దగ్గరకు పరుగెత్తడం మనము ఊహించవచ్చు. ఆ చల్లటి మంచినీరు ఎండిపోయిన వారి నోటిలో ఎంతో సంతృప్తిని కలిగించి వారి దాహాన్ని తీర్చి ఉంటుంది. వారు హోరేబు ప్రాంతంలో దాదాపు ఒక సంవత్సరం ఉన్నారు. ప్రభువు ఎంతో ప్రేమ కలిగి వారికి కావలసిన ఆహారాన్ని నీటిని ప్రతి దినము సమకూర్చాడు. వారు అరణ్యములో ప్రయాణం చేసిన 40 సంవత్సరములలో ఒక్కరు కూడా దాహం చేత చనిపోయినట్లు బైబిలులో ఎక్కడా వ్రాయబడలేదు. ప్రభువు మాత్రమే అంత గొప్ప అద్భుతాలను జరిగించగలడు.

**సందేశము** : దాహంతో ఉన్న ఇశ్రాయేలీయులకు దేవుడు అరణ్యములో సమృద్ధిగా నీటిని ఇచ్చి వారిదాహము తీర్చినట్లు మనము చూశాము. దేవుడు వారి ప్రతి అవసరాన్ని తీర్చినప్పటికి కూడా ఇశ్రాయేలీయులు సణగటం మానలేదు. వారు దేవుని విశ్వసించవలసినంతగా విశ్వసించ లేకపోయారు.

**అన్వయంపు** : మన హృదయములలోని దాహము గురించి బైబిలులో ఎన్నోచోట్ల వ్రాయబడింది (కీర్తన 63:61; యెషయా 44: 3) ఎవడైనను దప్పిగొనిన ఎడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను అని చెప్పినట్లు బైబిల్ లో వ్రాయబడింది (యోహాను7:37). దేవుని క్షమాపణ కోరినట్లయితే ఆయన మనలను క్షమించడానికి సిద్ధంగా ఉంటాడు. ఆయన మన పాపములను కడిగివేసి మనకు నిజమైన సంతోషాన్ని, సమాధానాన్ని ఇస్తాడు.

ప్రభువైన యేసు ఒకసారి సమరయ పట్టణములో బావి దగ్గర ఒక స్త్రీని కలిసి దాహమునకు నీళ్ళు ఇమ్మని అడిగాడు. తరువాత తాను జీవజలము ఇవ్వగలను అని ఆ స్త్రీతో యేసు చెప్పాడు. ఆ స్త్రీ ఆమె జీవితంలో చేసిన అనేకమైన పాపముల గురించి ఆమెకు తెలియచేసి పాపక్షమాపణ గురించి వివరించాడు. ఆ స్త్రీ యేసు లోక క్షకుడు అని విశ్వసించి జీవజలముల ఊట అయిన యేసును తన హృదయములో చేర్చుకుంది. ఆమె మాత్రమే కాక తన ఊరిలో వారందరినీ యేసు దగ్గరకు నడిపించి వారు కూడా విశ్వసించులాగున చేసింది(యోహాను 4:42). వారు కూడా జీవజలములను పొందగలిగారు. హృదయములో దాహము గొనుట అంటే ఏమిటి? మనము చేసిన ప్రతి పాపమును గురించి హృదయములో పశ్చాత్తాపపడి దేవుని క్షమించమని అడగాలి. మనలను క్షమించి మన హృదయములో ఉండమని ప్రభువైన యేసుకు ప్రార్థించాలి. మన హృదయమును ప్రభువు సన్నిధిలో క్రుమ్మరించి ప్రతి దినము దేవుని దగ్గర ప్రార్థించాలి. దేవుడు మనలను రక్షించి నప్పుడు మన హృదయాలలో సంతోషం సమాధానం ఉంటాయి.

**ఉదాహరణ**: ఒక ఊరిలో దివ్య అనే ఏడు సంవత్సరముల బాలిక ఉండేది. ఆ పాప హృదయంలో ప్రభువైన యేసును గూర్చి తెలుసుకోవాలని ఎంతో ఆశ వుండేది. ఏడు సంవత్సరముల వయసులోనే యేసును తన రక్షకునిగా ఉండమని ఎంతోప్రార్థించేది. అలా ఎన్నో సంవత్సరములు ప్రార్థించిన తరువాత యేసు తన పాపములు క్షమించాడుఅనే విశ్వాసం దివ్య హృదయములో కలిగింది. అప్పుడు దివ్య హృదయము ఎంతో సంతోషంతో నిండిపోయింది. జీవజలము అయిన యేసు దివ్య హృదయములోని దాహం తీర్చి ఆమెను సంతృప్తి పరిచాడు. ఆయన దగ్గరకు వెళ్ళి క్షమాపణ కోరిన ఎడల మన దాహం కూడా ఆయన తీర్చి మనకు సంతోషాన్ని ఇవ్వగలడు.

**కంఠత వాక్యం**: "నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు" అని యేసు చెప్పాడు (యోహాను 4 :14)


# దేవుడు ఇశ్రాయేలీయులకు నీటిని సమకూర్చుట



దేవుడు బండ నుండి నీటిని అనుగ్రహించాడు

నిర్గమ 17

# దేవుడు ఇశ్రాయేలీయులకు నీటిని సమకూర్చుట






దేవుడు బండ నుండి నీటిని అనుగ్రహించాడు

నిర్గమ 17

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర | భి | ఋ | ఋ | నీ | టి | ఋ | గ్గ | త | హో | త | ఏ | శ | ర | ఛ |
| ఛ | భి | ఏ | త | భి | త | శ | య | ఏ | రే | ఢ | త | ఆ | య | ఢ |
| ఏ | ఛ | శ | ఛ | శ | ఢ | భ | ఏ | శ | ఋ | ఋ | య | భ | ఘ | ఋ |
| ఆ | ఏ | ఏ | య | భ | పె | ర | లీ | మా | య | ఏ | త | ర | ఆ | య |
| ఐ | భ | ర | య | భి | ద్ద | ర | ము | రా | య | ఏ | త | భ | త | ఋ |
| గు | ఆ | భ | శ | ర | లు | భ | భ | ప్ర | ఋ | భ | భి | ర | శ | య |
| ప్తు | భి | ఆ | శ | శ | ఛ | ర | ఘ | భు | ర | శ | య | య | ఢ | ఢ |
| దా | కా | ఆ | ఘ | ప | శ | ర | ర | వు | ఘ | ర | భ | శ | య | త |
| హం | లు | ఆ | శ | ఏ | ర | ప | ఆ | త | ఛ | ఆ | శ | ఢ | ఘ | త |
| ఋ | వ | ర | ఢ | ఏ | ఢ | ఘ | భి | భ | య | భి | ఘ | భ | ఢ | ప |
| ఢ | లు | భ | ఏ | య | ఋ | భి | య | ప | ఢ | ఋ | ఘ | య | ఛ | ఏ |
| ప | ఘ | త | ఋ | ఋ | ప | ఏ | ఢ | ఏ | య | భ | య | భ | ప | ప |
| ఘ | ఘ | శ | ఢ | ఛ | శ | య | ఢ | ఢ | న | ఏ | శ | ఆ | ఋ | శ |
| ర | ర | య | ఆ | ఘ | భ | ఆ | శ | ఘ | ది | ప | భి | ఋ | భి | ఢ |
| ఏ | త | భ | త | త | ఏ | ఏ | భ | ఆ | ర | త | ఏ | భి | య | ఆ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. మారా
2. ఏలీము
3. ఐగుప్తు
4. హోరేబు
5. ప్రభువు
6. నీటిబుగ్గ
7. దాహం
8. పెద్దలు
9. నది
10. కాలువలు